




www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సంపుటి 02 — సంచిక 106 — రంగారెడ్డి — శనివారం 12 సెప్టెంబర్ 2026 — ఎడిటర్ :శ్రీధర్‌యాదవ్ — పేజీలు :8 — వెల:4/రూ


## బ్రిక్స్ వేదికగా ఆర్థిక బంధాల బలోపేతం



- స్టార్టప్‌లకు ప్రపంచస్థాయి ఎకోసిస్టమ్ ఉందన్న ప్రధాని మోదీ
- 40 దేశాలతో స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్న భారత్
- బ్రిక్స్ దేశాలు భారత ఆవిష్కరణ వేదికలను వినియోగించుకోవాలని పిలుపు

## విద్యా వ్యవస్థ వైఫల్యాలపై రాహుల్ ఆందోళన

- యువతను నిరాశపరుస్తోందన్న కాంగ్రెస్ నేత
- పేపర్ లీకులు, అధిక ఫీజులపై విమర్శలు
- విద్యార్థుల అనుభవాలు పంచుకోవాలని పిలుపు



భారత విద్యా వ్యవస్థపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. లక్షలాది మంది యువత నిజాయతీగా కష్టపడుతున్నప్పటికీ, ప్రస్తుత విద్యా వ్యవస్థ వారిని నిరాశపరుస్తోందని విమర్శించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని వాటికి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో

## పర్యావరణహిత గణేశ్ ఉత్సవాలకు గవర్నర్ పిలుపు



- మట్టి వినాయక విగ్రహాలను ఎంపిక చేయాలని సూచన
- నీటి వనరుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి
- పర్యావరణహిత వేడుకలకు పిలుపు: శివ ప్రతాప్ శుక్లా
- రసాయన రంగులు, పీవోపీ విగ్రహాలకు దూరంగా ఉండాలన్న సూచన

# ప్రభుత్వ విద్యలో సంస్కరణలు వేగవంతం

- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యకు ప్రాధాన్యం
- విద్యార్థులు, ఉపాధ్యాయులకు పోషకాహార భోజనాల ఏర్పాటు
- విద్యా ప్రమాణాల పెంపుపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు



తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి పలు కీలక సంస్కరణలను అమలు చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. శాసనసభలో మాట్లాడిన ఆయన, ప్రైవేటు విద్యాసంస్థల వైపు తల్లిదండ్రులు ఆకర్షితులు కావడానికి గల ప్రధాన కారణాలను విశ్లేషిస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. చిన్న వయసులోనే పిల్లలకు విద్య అందించే విధానాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. ప్రైవేటు విద్యా వ్యవస్థలో రెండున్నరేళ్ల వయసు నుంచే పిల్లలను పాఠశాలలకు పంపుతున్నారని, అయితే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ఐదేళ్ల తర్వాత మాత్రమే పాఠశాలల్లో ప్రవేశం కల్పిస్తున్న పరిస్థితి

## ప్రజా సంతృప్తే లక్ష్యమన్న చంద్రబాబు

- కలెక్టర్లకు కీలక దిశానిర్దేశం చేసిన చంద్రబాబు
- పాలనలో ఏఐ, డీప్ టెక్నాలజీ వినియోగంపై ఫోకస్
- ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- సానుకూల దృక్పథం పెంచాలని అధికారులకు సూచన



### మధుయాష్కి గౌడ్‌కు

## ఖర్గే అభినందనలు

- ఏఐపీసీ చైర్‌పర్సన్‌గా నియామకంపై కృతజ్ఞతలు
- బెంగళూరులో ఖర్గేను కలిసిన మధుయాష్కి గౌడ్
- వృత్తి నిపుణులను కాంగ్రెస్‌కు అనుసంధానం చేయాలని సూచన



ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఏఐపీసీ) చైర్‌పర్సన్‌గా నియమితులైన మాజీ పార్లమెంట్ సభ్యుడు మధుయాష్కి గౌడ్ శుక్రవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను బెంగళూరులోని ఆయన నివాసంలో కలిశారు. తనపై నమ్మకం ఉంచి జాతీయ స్థాయి బాధ్యత అప్పగించినందుకు ఖర్గేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్




## పేదల గృహ కలను సాకారం చేసిన కాంగ్రెస్

- రాష్ట్రంలో రెండు లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం
- నిజామాబాద్‌లో పైలెట్ ప్రాజెక్టుగా ఇందిరమ్మ టవర్స్
- కేంద్ర బకాయిలను విడుదల చేయాలి: మహేష్ కుమార్ గౌడ్



## భూదందాలపై సర్కార్‌ను నిలదీసిన కేటీఆర్

- సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు
- 22ఏ భూముల వ్యవహారంపై ఆరోపణలు
- కొండా సురేఖ తొలగింపుపై సంచలన వ్యాఖ్యలు
- తెలంగాణ భవన్‌లో బాధితులతో సమావేశం

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో 22ఏ నిషేధిత భూముల బాధితులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో భూములను కాపాడాల్సిన వారే భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ ప్రభుత్వ తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు ఆర్టీఐని అడ్డం పెట్టుకుని బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేశారని, ప్రస్తుతం

## డిప్యూటీ సీఎంకు మట్టి గణపతి అందజేసిన పొన్నం

- పర్యావరణహిత వినాయకులపై అవగాహన కార్యక్రమం
- మట్టి విగ్రహాల వినియోగానికి ప్రజలకు పిలుపు



### రైతు సమస్యల పరిష్కారంలో

## తుమ్మలకు ప్రశంసలు

- తుమ్మల పనితీరును కొనియాడిన రాకేష్ రెడ్డి
- రైతుల ఆందోళనపై వెంటనే స్పందించిన మంత్రి
- 15 నిమిషాల్లో ఫోన్ చేసి భరోసా ఇచ్చిన తుమ్మల
- పార్టీలకు అతీతంగా సేవలందిస్తున్న మంత్రి
- బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



మన వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక



# భూమి పూజ కార్యక్రమానికి విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి

**ఏర్పాట్లను పరిశీలించిన**
**ఎమ్మెల్యే బండారి, ఉప్పల్ జెడ్ సి రాధిక గుప్తా**
**30 కోట్ల వ్యయంతో ఆత్మగౌరవ భవనం**
**భారీ ఏర్పాట్లు చేస్తున్న ఆర్యవైశ్య మహాసభ**
**రాష్ట్ర ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలి**
**మేడ్చల్ జిల్లాకే గర్వకారణం :**



**బెలిదే రమేష్ కాప్రా, వార్త మిర్రర్, సెప్టెంబర్ 11 :** ఉప్పల్ భగాయత్ లో ఈనెల 13న రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉప్పల్ బగాయత్ లో ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించింది. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో దాదాపు 30 కోట్ల రూపాయల వ్యయంతో ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. గతవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష కార్యదర్శులు బెలిదే రమేష్ గుప్తా, బచ్చు నగేష్ గుప్తాల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ హాజరై ఈనెల 13న ఉప్పల్ భగయత్ లో నిర్వహించే భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్రంలోని ఆర్యవైశ్యులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తమ జిల్లాలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆత్మగౌరవ భవన నిర్మాణం జరగడం ఎంతో గర్వంగా ఉందని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు. మేడ్చల్ జిల్లా నుంచి సుమారు ఐదువేల మంది ఆర్యవైశ్యుల తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈనెల 13న ఉదయం ఎనిమిది గంటలకు భూమి పూజ స్థలంలో శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నామని ఆసక్తి ఉన్న దంపతులు పాల్గొనవచ్చని వారు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ కార్యక్రమానికి హాజరవుతున్న సందర్భంగా ఉప్పల్ బగాయత్ లో జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం ఉదయం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎం ఎం సి ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తాలు పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆర్యవైశ్య మహాసభ నిర్వాహకులకు వారు సూచించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఆర్యవైశ్యుల ఐక్యతను చాటుకోవాలని నిర్వాహకులు కోరారు.



# ఫ్యూచర్ సిటీ తో దేశాభివృద్ధిలో రంగారెడ్డి జిల్లా పాత్ర కీలకం...!

**-విదేశాల నుంచి వచ్చేవారు నివాసాలకు ఫ్యూచర్ సిటీ వైపు చూస్తున్నారు..!**
**-ఫ్యూచర్ లేని పార్టీ నేతలు... ఫ్యూచర్ సిటీ ఉండదని మాట్లాడుతున్నారు.?**
**-ఫ్యూచర్‌సిటీతో తెలంగాణకు మరింత గొప్పపేరు రాబోతుంది.!**
**- క్వశ్చన్ అవర్‌లో శాసనసభావేదికగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే**



**రంగారెడ్డి జిల్లా మన వార్త మిర్రర్ ప్రతినిధి**భారతదేశ ఆర్థికాభివృద్ధిలో రంగారెడ్డి జిల్లా కీలకపాత్ర పోషిస్తోందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి గారు పేర్కొన్నారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో భాగంగా శుక్రవారం ఉదయం శాసనసభ క్వశ్చన్‌అవర్‌లో జిల్లాకు సంబంధించిన పలుఅంశాలను ఆయన లేవనెత్తారు. దేశంలోని ప్రధాన ఇండస్ట్రియల్ కారిడార్‌గా రంగారెడ్డి జిల్లా నిలుస్తోందన్న మల్‌రెడ్డి... గొప్పగొప్ప పరిశ్రమలు రావటం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో ప్రభుత్వం కాలుష్యరహిత పరిశ్రమల ఏర్పాటుపై దృష్టిసారించాలని కోరారు. అలాగే, రైజింగ్ తెలంగాణలో భాగంగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. గత ప్రభుత్వం ప్రాణాలు తీసే ఫార్మాసిటీని ఏర్పాటు చేయతలపెట్టిందన్న మల్‌రెడ్డి... ప్రజాప్రభుత్వం వచ్చాక దాన్ని రద్దుచేసిన విషయాన్ని గుర్తుచేశారు. దానిస్థానంలోనే కాలుష్యరహిత ఫార్మాసిటీతో పాటు హైదరాబాద్‌కు ధీటుగా ఫ్యూచర్‌సిటీని రంగారెడ్డి జిల్లాలో నిర్మాణం జరుగుతోందన్నారు. నిన్న ఫ్యూచర్‌సిటీకి వెళ్లి అది ఉండదని మాట్లాడుతున్న వారు... వారి పార్టీకి ఫ్యూచర్‌లేదన్న సంగతి గుర్తుంచుకోవాలని మల్‌రెడ్డి రంగారెడ్డి శాసనస భావేదికగా హెచ్చరించారు. పదేళ్లలో రాష్ట్రాన్ని అప్పులమయం చేసి, అస్తవ్యస్థం చేశారని మండిపడ్డారు. విదేశాల నుంచి వచ్చే వారు కూడా పెట్టుబడులు, నివాసాలకు ఫ్యూచర్‌సిటీ వైపు చూస్తున్నారని చెప్పిన మల్‌రెడ్డి... అద్భుతనగరంగా ఇది రూపుదిద్దుకోనుందని జోస్యం చెప్పారు.

# మోడీతో దేశానికి భరోసా

**- శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యులు కట్టా సుధాకర్ రెడ్డి**




**కల్వకుర్తి, సెప్టెంబర్ 11 వార్త మిర్రర్ ప్రతినిధి:-** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా, అలాగే ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమాలను విజయవంతం చేయాలని శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్ కట్టా సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో మున్సిపాలిటీ, మండల స్థాయిలో నిర్వహించిన సేవా సంకల్ప అభియాన్ కార్యశాల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కట్టా సుధాకర్ రెడ్డి మాట్లా డుతూ. .నరేంద్ర మోడీ తొలిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా తొమ్మిది ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు ఈ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పార్టీ నిర్ణయించిం దన్నారు. ప్రతి బూత్ స్థాయిలో కార్యక్రమాలను నిర్వహించి, నరేంద్ర మోడీ జన్మదినానికి కార్యకర్తలు, ప్రజల తరపున సేవా కార్యక్రమాల రూపంలో కాను కగా అందించాలని సూచించారు. సేవా సంకల్ప అభియాన్‌ను ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.మోడీ నాయ కత్వంలో భారత్ విశ్వగురువుగా ఎదుగుతోంది: తల్లోజు ఆచారి మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి మాట్లాడుతూ.. 25 ఏళ్ల క్రితం సాధారణ స్వయంసేవకుడిగా ప్రజాజీవితాన్ని ప్రారంభించిన నరేంద్ర మోడీ నేడు ప్రపంచ నాయకుడిగా ఎదిగారని అన్నారు. హిందూ ధర్మం, దేశ సేవ పట్ల అంకితభావంతో పనిచేయడం వల్లే ఆయన ఈ స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు.భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దే లక్ష్యంతో మోడీ నిరంతరం పనిచేస్తున్నారని, ఆయనను ఆదర్శంగా తీసుకుని బీజేపీ కార్యకర్తలు ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశం విశ్వగురువుగా ఎదిగే వరకు విశ్రమించకుండా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వివిధ మోర్చా అధ్యక్షులు, పదాధికారులను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ, రూరల్ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, మట్ట నరేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్ర సాద్, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుండోజు గంగాధర్, జిల్లా సేవా సంకల్ప అభియాన్ కో-కన్వీనర్ బోడా నరసింహ, మున్సిపాలిటీ, రూరల్ కన్వీనర్లు నరేడ్ల శేఖర్ రెడ్డి, సూర్యకృష్ణ గౌడ్, జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు బండెల రామచంద్రారెడ్డి, అంజన్ రెడ్డి, కురుమిద్ద సర్పంచ్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు ఎనుగొండ రామకృష్ణ, వరికుప్పల శ్రీరాములు, జిల్లా కౌన్సిల్ మెంబర్ వాగుల్దాస్ నరేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి బాల కృష్ణ, ప్రధాన కార్యదర్శులు దేవర్ల మహేష్, పెద్దారి పర్వతాలు, బచ్చలకూర శ్రీశైలం, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు వంశీ నాయక్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కృష్ణయ్య, బొడ్డుపల్లి శ్రీకర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పరశురాములు, యువ మోర్చా అధ్యక్షుడు తోడేటి అరవింద్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కిరణ్ రెడ్డి, మోతే హుస్సేన్, కోశాధికారి లక్ష్మీనరసింహ, నాయకులు బాలరాజు గౌడ్, మాయని రాజశేఖర్, ఆనంద్, వెంకటేష్, చింటూ, రంగయ్య, బూత్ అధ్యక్షులు, వివిధ పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదానం అన్ని దానాల్లో కెల్లా అత్యంత పవిత్ర కార్యం- డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్

**- ఆకలితో ఉన్నవారికి కడుపునిండా అన్నం పెట్టడం దైవంతో సమానమైన సేవ.!**



**వనస్థలిపురం మన వార్త మిర్రర్ ప్రతినిధి** ఎల్ బి నగర్ వనస్థలిపురం, చింతల్ కుంట పల్లవి గార్డెన్ సమీపంలో అమావాస్య రోజున గత 12 సంవత్సరాలుగా కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ అన్నదానం అన్ని దానాల్లోకెల్లా అత్యంత పవిత్ర కార్యం అని అన్నారు. నిస్సహాయులైన పేద ప్రజలకు ఆహారం అందించడం వల్ల వారి ఆశీస్సులు లభిస్తాయని. ఆకలితో ఉన్నవారికి కడుపునిండా భోజనం పెట్టడం దైవంతో సమానమైన సేవా అని అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 800 కు పైగా ప్రజలు పాల్గొన్నారు అని సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## టైక్వాండోలో ప్రతిభ కనబరుస్తున్న లిటిల్ ఛాంపియన్స్- ప్రశంస పత్రం అందుకున్న బండారు ధన్వీర్ సాయి

**- 4 ఏండ్ల వయసులోనే టైక్వాండలో అద్భుత ప్రతిభ కనబరుస్తున్న బండారు ధన్వీర్ సాయి**



**ఎల్ బి నగర్ మన వార్త మిర్రర్ ప్రతినిధి**ఎల్ బి నగర్ చింతలకుంట టైక్వాండో కరాటే శిక్షణ తరగతుల్లో అత్యంత ప్రతిభ కనబరుస్తున్న లిటిల్ ఛాంపియన్స్, 4 సంవత్సరాల వయసులో టైక్వాండలో అద్భుత ప్రతిభ కనబరుస్తున్న ప్రముఖ రియాల్టర్, భ్రమరాంబిక ప్రాపర్టీస్ అధినేత బండారు మనుదీప్- సంతోష కుమా రుడు బండారు ధన్వీర్ సాయి ( బ్రూస్ లీ) కరాటే మాస్టర్ మాట్లాడుతూ ఫస్ట్ మరియు ఆకుపచ్చ బెల్టులు విద్యార్థి సాధించిన ప్రగతిని మరియు వారి నైపుణ్య స్థాయిని సూచిస్తాయి సాధారణంగా తెల్ల బెల్టు, బిగినర్ తర్వాత వచ్చే ప్రారంభ మధ్యంతర స్థాయిలను ఇవి తెలియజేస్తాయి అని అన్నారు. ప్రాథమిక స్థాయిని దాటి తన నైపుణ్యాలను శారీరక శ్రమను మరింత మెరుగుపర చుకుంటూ ఈ చిన్నారులు ఎదుగుతున్నారని అన్నారు. కరాటే శిక్షణలో ధన్వీర్ సాయి వారి మిత్ర బృందాన్ని అభినందిస్తున్నమని తెలిపారు

## హైదరాబాద్ 2 డిపో నూతన మేనేజర్ పవన్ కు ఎంప్లాయిస్ యూనియన్ ఘన సన్మానం

**డిపో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి- సురపల్లి సత్యనారాయణ**



**హైదరాబాద్ మన వార్త మిర్రర్ ప్రతినిధి** హైదరాబాద్ 2 డిపోకు నూతన డిపో మేనేజర్ గా విచ్చేసిన పవన్ కు డిపో ఎంప్లాయిస్ యూనియన్ నాయ కులు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. డిపో యూనియన్ అధ్యక్షులు సురపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ డిపోలోని కార్మిక సమస్యలు, ముఖ్యంగా మహిళా కండక్టర్ల సమస్యలను పరిష్కరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు సూరపల్లి సత్యనారాయణ డిపో కార్యదర్శి ఈసం యాదగిరి, మహిళ కార్యదర్శి శశికళ, గ్యారేజీ అధ్యక్షులు రాజు, యూనియన్ సీనియర్ నాయకులు యాదగిరి, డి.ఎస్ గౌడ్, ఎల్ ఎన్ గౌడ్, మహేందర్, డిఎ న్ రెడ్డి, సాయికిరణ్, రాహుల్ తదితర ఎంప్లాయిస్ నాయకులు పాల్గొన్నారు

## వృద్ధులకు అండగా నిలవడం మన అందరి బాధ్యత - డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్



**వనస్థలిపురం మన వార్త మిర్రర్ ప్రతినిధి** వనస్థలిపురం వృద్ధాశ్రమంలో 50 మంది వృద్ధులకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని కృష్ణ గోపాల్ సేవాసమితి సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ వృద్ధులకు సేవ చేయడం గొప్ప మానవతా దృక్పథమని వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. సమాజంలో వృద్ధులు, నిరాశ్రయులు, అనాధలకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వివరించాలన్నారు. అనాధలకు, అభాగ్యులకు, వృద్ధులకు అవసరమైన వారికి సేవ చేయడంలో మా కృష్ణ గోపాల్ సేవాసమితి ఎప్పుడు ముందుంటుందని తెలిపారు

# గణేష్ మండపాల నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.!

## - భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలి



**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో గణేష్ మండపాల కమిటీ సభ్యులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పోలీస్ అధికారులు గణేష్ మండపాల నిర్వాహకులకు బాధ్యతలు, భద్రతా చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు మరియు ఉత్సవాల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలపై సమగ్రంగా సూచనలు అందించారు. మండపాల వద్ద విద్యుత్ భద్రత, అగ్ని ప్రమాదాల నివారణ, సీసీ కెమెరాల ఏర్పాటు, అత్యవసర మార్గాల అందుబాటు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏర్పాట్లు, మహిళలు మరియు చిన్నారుల భద్రత వంటి అంశాలపై నిర్వాహకులకు అవగాహన కల్పించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాల సందర్ంగా ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీస్ శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని, ఊరేగింపుల సమయంలో క్రమశిక్షణ పాటించాలని, డీజేలు/శబ్ద కాలుష్యంపై నిబంధనలు ఉల్లంఘించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, మండపాల వద్ద మద్యం సేవించి అల్లర్లు చేయడం, అసభ్య ప్రవర్తన, ఘర్షణలకు దారితీసే చర్యలు, ప్రమాదకరమైన విద్యుత్ కనెక్షన్లు, అనధికారికంగా రహదారులను ఆక్రమించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితల్లోనూ అనుమతించవద్దని నిర్వాహకులకు స్పష్టం చేశారు. గణేష్ ఉత్సవాలు భక్తి, భద్రత, సోదరభావం మరియు సామాజిక సామరస్యానికి ప్రతీకగా నిలిచేలా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని అధికారులు కోరారు. "ఉత్సవాల నిర్వహణలో నిర్వాహకుల బాధ్యత కీలకం -- ముందస్తు జాగ్రత్తలే ప్రమాదాల నివారణకు తొలి అడుగు."ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా యాదాద్రి భువనగిరి పోలీస్ శాఖ సమన్వయంతో సమర్థవంతమైన భద్రతా చర్యలు చేపడుతోంది

# వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

**-జాతీయ భావనతో దేశ ధర్మ రక్షణకు పాటుపడాలని వక్తల పిలుపు...**

**-ప్రణుతి జూనియర్ కళాశాలలో వి.హెచ్.పి, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్' అవగాహన సదస్సు...**



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 11** యువత గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, జాతీయభావంతో దేశ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. బజరంగ్ దళ్ జగిత్యాల జిల్లా రాయికల్ ప్రఖండ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రణుతి జూనియర్ కళాశాలలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన, మార్గదర్శక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్త ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత ఆరోగ్యంతో పాటు వారి విద్య, ఉద్యోగ అవకాశాలు, కుటుంబ జీవితం తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని తెలిపారు. వ్యసనాల కారణంగా అనేక కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. రాబోయే తరాలకు ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన, వ్యసనరహిత యువతను అందించడమే 'నషా ముక్త్ భారత్ అభియాన్' లక్ష్యమని అన్నారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, ఏఎస్ఐ సైఫుద్దీన్, కళాశాల ప్రిన్సిపాల్ బందెల తిరుపతి, శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా గోరక్ష ప్రముఖ్ వినయ్, మండల కో-కన్వీనర్ రాజు, కళాశాల ప్రముఖ్ వరుణ్, రవి కిరణ్, ప్రశాంత్, అజయ్, బజరంగ్ దళ్ కార్యకర్తలు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాయత్రి బ్యాంకు 26వ వార్షికోత్సవ వేడుకలు



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 11** గాయత్రి బ్యాంకు 26 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని బ్యాంకు బ్రాంచ్‌లో శుక్రవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, డిపాజిటర్లు, కస్టమర్ల సమక్షంలో కేక్ కట్ చేసి వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం కేక్‌ను కస్టమర్లు, సిబ్బంది, కార్యాలయ సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ సోమ మధు మాట్లాడుతూ.. గాయత్రి బ్యాంకు 26 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. రాయికల్ బ్రాంచ్ ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు ఖాతాదారులు, డిపాజిటర్లు, కస్టమర్లు అందించిన సహకారంతో బ్యాంకు విశేష అభివృద్ధి సాధించిందని తెలిపారు. రాయికల్ బ్రాంచ్ ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.100 కోట్ల మేర టర్నోవర్ సాధించడం జరిగిందని పేర్కొన్నారు. బ్యాంకుపై ఖాతాదారులు, డిపాజిటర్లు ఉంచిన నమ్మకం, సిబ్బంది అందిస్తున్న సేవలు, వారి సహకారమే ఈ స్థాయి అభివృద్ధికి ప్రధాన కారణమని మేనేజర్ తెలిపారు. భవిష్యత్తులో కూడా కస్టమర్లకు మెరుగైన బ్యాంకింగ్ సేవలను అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. బ్యాంకు అందిస్తున్న వివిధ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కస్టమర్లు గట్టు నరేష్, కడకుంట్ల జగదీశ్వర్ మాట్లాడుతూ గాయత్రి బ్యాంకు తమకు అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాయికల్ ప్రాంతంలో బ్యాంకు మరింత అభివృద్ధి చెంది ప్రజలకు మెరుగైన ఆర్థిక సేవలు అందించాలని ఆకాంక్షించారు. వార్షికోత్సవ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, డిపాజిటర్లు, కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన పొలాస శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు

**వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 11** ఆర్ఏఆర్ఎస్ పొలాస శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని రేచపల్లి, అర్పపల్లి గ్రామలలో క్షేత్ర స్థాయి వరి, మొక్కజొన్న, పత్తి, పసుపు, మిరప పంటలను సందర్శించి సమస్యలకు గల కారణాలను రైతులకు వివరించడం జరిగింది. వరిలో కాండము తొలుచు పురుగు నివారణకు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 2గ్రా/లి నీటికి పత్తిలో తామర పురుగు పచ్చదోమ నివారణకు ఫ్లోనికమీడ్ 0.3 గ్రా /లి నీటికి మిరప లో తామర పురుగు నివారణకు సైయంత్రానిలిప్రోలు 1.5 మీ లి / లిటరు పసుపులో మగ్గి ఆకు తెగులకి ప్రొపికోనాజోలు 1మీ. లి / లి నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అనంతరం ఆయా గ్రామాల్లో సాగు చేస్తున్న కూరగాయల పంటలు మరియు పూల పంటల క్షేత్రాలను కూడా అధికారులు, శాస్త్రవేత్తలు సందర్శించారు. ఆయా పంటల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, రైతులు పాటిస్తున్న సాగు పద్ధతులు, ఎరువులు మరియు నీటి వినియోగం, చీడపీడలు--తెగుళ్ల పరిస్థితిపై రైతులతో సారంగాపూర్ మండలంలోని రైతు వేదికలో చర్చించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. కే రాజేష్, వై. స్వాతి, రేచపల్లి సర్పంచ్, వ్యవసాయ అధికారి పి. ప్రదీప్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా అన్న ప్రసాద వితరణ

కాప్రా, వార్త మిర్రర్, సెప్టెంబర్ 11 :కాప్రా సర్కిల్ కుషాయిగూడ డివిజన్ పరోదిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ లోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం వద్దశుక్రవారం శుభ పొలం అమావాస్య సందర్భంగా చిందం యాదగిరి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మూడు వందల మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జె. సుధాకర్, కార్యదర్శి అఖిల్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, రాజేష్, వరాదేశ్, శివ కృష్ణ, గౌతమ్, తిరుమల్, సుధాకర్,దేవాలయ కమిటీ సభ్యులు అనిత, అనసూయ, ఎస్ పద్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మురికి కాలువ నిర్మాణం కోసం వినతి

## - కాలనీలో నిల్వ ఉంటున్న మురుగు నీటితో ప్రజలకు ఇబ్బందులు



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 11** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ఒకటవ వార్డులో గల కుమ్మర శాలి వాహన సేవా సంఘం సభ్యులు పురపాలక సంఘం కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. సంఘం భవనం ముందర మురికి కాలువ లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలోని నివాసాల నుంచి వచ్చే మురుగు నీరు వెళ్లేందుకు సరైన కాలువ లేకపోవడంతో అక్కడే నిల్వ ఉంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో దోమలు, పందులు అధికంగా చేరి ప్రజలు విషజ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి, ఒకటవ వార్డులో త్వరగా మురికి కాలువను మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ప్రసాద్, కొత్తపల్లి వినోద్, హనుమాండ్లు, గంగరాజం, శివరాజం, రాజేశం, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్జీటీ ల ఆత్మగౌరవం ఐక్యత సమావేశం



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 11** జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ టీచర్ల ఐక్యత సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఎస్జీటీల ఆత్మగౌరవం, ఐక్యత అనే అంశాలే ప్రధానంగా ఈ సమావేశం కొనసాగింది. నేటి ప్రస్తుత తరుణంలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయుల సమస్యల సాధనే లక్ష్యంగా ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాయికల్ మండలానికి చెందిన సుమారు 30 మంది ఎస్జిటి ఉపాధ్యాయులు హాజరై భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దొంగ జితేందర్, పల్లి రాజేందర్, పుర్రె శ్రీనివాస్, వేల్పుల గంగరాజం, తెడ్డు నరేష్, గుర్రం సత్య నారాయణ, గొల్లపల్లి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## టెక్నాలజీ కాలేజ్ విద్యార్థులకు హాస్టల్ కేటాయించాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో పరిపాలన భవనం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 11...**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉస్మానియా యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో టెక్నాలజీ కాలేజ్ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కార్యాలయం ఎదుట శాంతియుతంగా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. టెక్నాలజీ కాలేజ్ విద్యార్థులు హాస్టల్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, విద్యార్థుల సమస్యను పరిష్కరించాలనే డిమాండ్‌తో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఈ ఆందోళన చేపట్టడం జరిగింది. విద్యార్థుల న్యాయమైన డిమాండ్‌పై అధికారులు వెంటనే స్పందించి, టెక్నాలజీ కాలేజ్ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ టెక్నికల్ సెల్ ప్రముఖ్ సుమన్ శంకర్, సిటీ సెక్రెటరీ పృథ్వీతేజ, ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు గెల్లుశేఖర్, సెక్రెటరీ మోక్షిత్, సిటీ జాయింట్ సెక్రెటరీ దినేష్, నితిన్, వివేక్ ,భాను, పాల్గొన్నారు.

# వినాయకుడి ఆకారంలో కూర్చున్న విద్యార్థులు..

## - ఆకట్టుకున్న వినూత్న ప్రదర్శన పాఠశాల విద్యార్థులు



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 11** రానున్న వినాయక చవితిని పురస్కరించుకుని చౌటుప్పల్ పట్టణకేంద్రం లోని మల్లిఖార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు వినూత్న రీతిలో తమ భక్తిని చాటుకున్నారు. వరుస సెలవు ల నేపథ్యంలో శుక్రవారం మల్లిఖార్జున పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులంతా కలిసి విఘ్నేశ్వరుడి ఆకారంలో కూర్చొని ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల నిర్వహణ అధికారి మారెపల్లి మల్లారెడ్డి మాట్లాడుతు విఘ్నాలను తొలగించే విఘ్నేశుడు విద్యార్థులకు జ్ఞానం, వివేకం, ఏకాగ్రతను ప్రసాదించే దేవుడిగా భక్తులు భావిస్తారన్నారు. వినాయకుడి ఆదర్శాలను అనుసరించి విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో రాణించాలని సూచించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల సృజనాత్మకతకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట లక్ష్మి దేవి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మోనాలిక, ఎస్. బి రాజ్, శైలజ, కవిత, దీప లక్ష్మి, హీన, రజిత, సబితా, సానియా, సనా, సంతోష, నేహా, శృతి తదితరులు పాల్గొన్నారు..

## శ్రావణ మాసం అమావాస్య సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు.

- నారికేళాభిషేకం, అమ్మ వారికి 51 చీరలతో అలంకారం
-అమ్మ వారికి ముడుపు సమర్పణ



**వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిది సెప్టెంబర్ 11** జగిత్యాల పట్టణశీ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి ధనలక్ష్మి సహిత దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శ్రావణ మాసం అమా వాస్య శుక్రవారం అమావాస్య పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకువ ార్చన నారికేళాభిషేకం, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పిం చారు. శ్రావణ మాసం సందర్భంగా కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ముగ్గురిని ఎంపిక చేసి వారికి బహుమతులు యివ్వడం జరిగినది. అలాగే అ మ్మ వారి శేష వస్త్రం, అమ్మ వారి ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, మహిళా సభ్యుల ు వొడ్నాల లత, వడ్ల గట్ల స్వాతి, భారతాల గీత, సాయి రాణి, సంధ్య, భాగ్య లక్ష్మి, చంద్ర కళ, అవంతిక, గంగమ్మ, పద్మావతి, సుజాత, దివ్య, శిరిష, అంజలి, మాధురి, శిరిష, ' జమున,మనీత, గంగ జల, ప్రియాంక, సాయి ప్రసన్న, అర్చకులు శ్రీహరి
తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కొరతని తీర్చాలని రైతుల నిరసన



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 11** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఒడ్డెలింగపూర్ సెక్షన్ పరిధిలోని రైతులు ఒడ్డెలింగపూర్ లో గల విద్యుత్ కేంద్రం వద్ద బైటాయించి విద్యుత్ కొరతని వెంటనే తీర్చాలని నిరస నను వ్యక్తం చేశారు. ఇరవై నాలుగు గంటల కరెంటు నుండి ఆరు గంటల విద్యుత్ కూడా అందడం లేదంటూ తమ గోసను వెళ్లబుచ్చుకున్నారు. ఈ ధర్నాకి సంఘీభావంగా రైతు నాయకుడు తురగా శ్రీధర్ పాల్గొనారు. ఈ కా ర్యక్ర మంలో రైతులు ముద్దం నారాయణ,శ్రీకాంత్ దారావత్ శ్రీనివాస్, అన పురం రవీందర్, సుధాకర్, రమణయ్య, ముంజం చిన్నరెడ్డి, కదూర్ల భూమ య్య, అంబ్రియ నాయక్, బల్సు సురేష్, లింగారెడ్డి, జాటోత్ రాజు, లింగారెడ్డీ, అల్లాల అంజిత్, అలల్లా అజయ్, అనుపురం నారాయణ, సల్లూరి వెంకటేష్, జనార్దన్, కొత్తలా మల్లయ్య,పల్లపు రజినీకాంత్, భూక్యా శంకర్, భూక్యా నరేష్, భ ూక్యా నందు, భూక్యా సంతోష్ నాయక్, సంఘాల నాయకులు పాల్గొన్నారు

## సీతాఫల్‌మండి బీజేపీ డివిజన్ అధ్యక్షుడిగా అరవింద్ చందుపట్ల



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 11:** భారతీయ జనతా పార్టీ సీతాఫల్‌మండి డివిజన్ అధ్యక్షుడిగా అరవింద్ చందుపట్ల నియమితులయ్యారు. ఈ సందర్భంగా బర్కత్‌పురాలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, జిల్లా ఉపాధ్యక్షులు కనకట్ల హరి, కందాడి నాగేశ్వరరెడ్డి, రాష్ట్ర మత్స్యకార సెల్ కన్వీనర్ ఆర్. కృష్ణమూర్తి, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి అంబాల రాజేశ్వర రావు, లీగల్ సెల్ కన్వీనర్ భాస్కర్ గిరి, ఓబీసీ మోర్చా నాయకులు మూట గణేష్, ఆకుల సంపత్, సీనియర్ నాయకులు ఈవీ నరేష్, సందీప్, సురేష్ ముదిరాజ్, ప్రతాప్, సతీష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా అరవింద్ చందుపట్ల మాట్లాడుతూ.. సీనియర్ నాయకుల మార్గదం ్శకత్వం, పార్టీ కార్యకర్తల సహకారంతో సీతాఫల్‌మండి డివిజన్‌లో బీజేపీని మరి ంత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు డివిజన్‌లో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తానని పేర్కొన్నారు.

## భారత్ సేవా సహకార ఫోరం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది సెప్టెంబర్ 11** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల భారత్ సేవా సహకార ఫోరం ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ తెలంగాణ చైర్మన్ బసవరాజు శ్రీనివా స్ సౌజన్యంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ట్రస్ట్ సభ్యులు బొబ్బిళ్ళ మురళి ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రజలకు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షించడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని మట్టి వినాయకులను పూజి ద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే లక్ష్యంతో భారత సేవా సహకార ఫోరం ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ట్రినిటీ విద్యాలయ ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల,మున్సిపల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సూర్వి నరసింహ గౌడ్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ ధర్మకర్తలు ఆవుల యేసు యాదవ్,వరకాల రవి గౌడ్,బొబ్బిళ్ళ సామ్రాట్,తదితరులు పాల్గొన్నారు..



## బాలాజీ రామకృష్ణ ఆలయంలో ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం...





**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 11**చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రావణమాసం చివరి శుక్రవ ారాన్ని పురస్కరించుకుని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళా భక్తులతో కుంకుమార్చన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండి తులు బ్రహ్మశ్రీ సంతోష్ కుమార్ శాస్త్రి పంతులు వేద మంత్రోచ్చారణల నడుమ ఈ పూజా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగింది.?ఈ వేడుకలో మున్సిపల్ చైర్మన్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ ముఖ్యఅ తిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలియు గ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి,అమ్మవార్ల దివ్య ఆశీస్సులు పూజలో పాల్గొన్న ప్రతి భక్తురాలికీ లభించాలని ఆకాంక్షించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలం తా ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో విలసిల్లాలని స్వామివారిని ప్రా ర్థించిన ట్లు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ?పూజా అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, అన్నదాన దాతలు, స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు

## రాయికల్ మండల ధూప దీప నైవేద్య అర్చక సమాఖ్య ఆత్మీయ సమ్మేళనం

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 11** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని శ్రీ చెన్నకేశవ నాథ పంచముఖ లింగేశ్వర స్వామి దేవాలయం గడికోటలో ధూప దీప నైవేద్య అర్చక సమాఖ్య ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం రోజున ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాయికల్ మండలం అర్బన్ అధ్యక్షులుగా శ్రీ మంగోలి సతీష్ శర్మను, రూరల్ అధ్యక్షులుగా శ్రీ కాకుస్తం వెంకట కృష్ణమాచార్యులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో దేశ్ముఖ్ ఫణీంద్ర శర్మ ప్రచార కార్యదర్శి బ్రహ్మన్న, శంకర్ శర్మ, మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఏటూరి ఆంజనేయ చారి, జగిత్యాల జిల్లా పట్టణ అధ్యక్షులు శ్రీ పెరంబుదూరి కిరణ్ కుమార్ స్వామి మరియు మండలంలోని వివిధ గ్రామాల అర్చకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఆలయంలో నిత్యం ధూప దీప నైవేద్యం చేయడం వల్ల గ్రామంలో అభివృద్ధి, ప్రజలకు ఆయురారోగ్యాలు, పాడిపంటలు, సకాలంలో వర్షాలు కురుస్తాయని తెలిపారు.



## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



**సికింద్రాబాద్, వార్త మిర్రర్, సెప్టెంబర్ 11:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ డిప్యూటీ మేయర్, జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు ఉచిత పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు మోతె శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరు లు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున సహజసిద్ధమైన మట్టితో తయారు చేస ిన విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణహితంగా పండుగను జరుపుకోవాలని సూ చించారు. మట్టి వినాయక విగ్రహాలను వినియోగించడం ద్వారా చెరువులు, కుం టలు, ఇతర నీటి వనరులను కాలుష్యం నుంచి కాపాడుకోవచ్చని ఆమె పేర్కొ న్నారు. భక్తి, సంప్రదాయాలతో పాటు పర్యావరణ పరిరక్షణను కూడా ప్రజలు తమ బాధ్యతగా భావించాలని కోరారు. మోతె శోభన్ రెడ్డి మాట్లాడుతూ తెల ంగ ాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ పర్యావ రణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై ప్రజల్లో అవ గాహన కల్పించడమే కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మట్టి వినాయక విగ్రహాలను స్వీకరించారు. పర్యావరణహితంగా వినాయక చవితిని జరుపుకోవాలని నిర్వాహకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కొత్త ఓటర్ల దరఖాస్తుల వెరిఫికేషన్‌లో జింకల మల్లేష్

**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 11:** కొత్తగా ఓటరు జాబితాలో పేరు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్న వారి వెరిఫికేషన్ ప్రక్రియ ఉస్మానియా యూ నివర్సిటీలోని ప్రొఫెసర్ రామ్‌రెడ్డి భవన్‌లో కొనసాగుతోంది. మాణికేశ్వరి నగర్, ఉస్మానియా యూనివర్సిటీ పరిధికి సంబంధించిన కొత్త ఓటర్ల దరఖాస్తులతో ప ాటు, వెరిఫికేషన్‌కు సంబంధించి నోటీసులు అందుకున్న వారి పరిశీలన కూడా ఇక్కడ నిర్వహిస్తున్నారు. ఈ వెరిఫికేషన్ ప్రక్రియలో బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హై దరాబాద్ జనరల్ సెక్రెటరీ, మాజీ జింకల మల్లేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తగా ఓటరు జాబితాలో పేరు నమోదు కోసం దర ఖాస్తు చేసుకున్న వారు, అలాగే వెరిఫికేషన్‌కు సంబంధించి నోటీసులు అందు కున్న వారు ప్రొఫెసర్ రామ్‌రెడ్డి భవన్‌కు వెళ్లి తమ వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అవసరమైన ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జింకల మల్లేష్ కోరారు. ఓటరు హక్కును సక్రమంగా వినియోగించుకునేందుకు ప్రతి ఒక్కరూ వెరిఫికేషన్ ప్రక్రియలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

